LV Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# గ్రామీణ భారతదేశంలో కార్నియా మార్పిడిలో మైలురాయి సృష్టించిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

### *గ్రామీణ కేంద్ర వ్యవస్థలో 100 మార్పిడులు పూర్తి*

**హైదరాబాద్, ఏప్రిల్ 12, 2019:** ప్రపంచంలోని అంధుల జనాభాలో సగంమంది భారతదేశంలోనే ఉన్నారు. దేశంలో ఉన్న 15 మిలియన్ల అంధులలో 6.8 మిలియన్లు కార్నియా అంధత్వ బాధితులు. ఈ సంఖ్య 2020 నాటికి 10.6 మిలియన్లకు పెరుగుతుందని అంచనా. ఇప్పటికీ పేదరికం విస్తృతంగా వ్యాపించి ఉన్న భారతదేశంలో కార్నియా అంధత్వం చాలావరకు పేదరికంలో ఉన్న జనాభాలో ఎక్కువగా కనబడుతున్నది. గ్రామీణ సమాజాల ముంగిటికే నేత్ర సంరక్షణను తీసుకువెళ్లాలనే లక్ష్యంతో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ముందడుగు వేస్తున్నది. ఈ ఏప్రెల్ 5వ తేదీన ద్వితీయ శ్రేణి కేంద్ర నేత్ర సంరక్షణా వ్యవస్థలో సంస్థ 100వ కార్నియా మార్పిడి ముధోల్ ద్వితీయ శ్రేణి కేంద్రంలో జరిగింది.

మార్చి 2016లో గుంటూరు జిల్లాలోని సంస్థకు చెందిన ధూళిపాళ ద్వితీయ శ్రేణి నేత్ర కేంద్రంలో మొదటి కార్నియా మార్పిడి చేయడంతో గ్రామీణ సమాజాలకు వారి ముంగిటికే క్లిష్టమైన శస్త్రచికిత్సా సంరక్షణనందించే ప్రయాణం మొదలైంది. కేవలం మూడు సంవత్సరాల కాలంలోనే, ముదోలు (నిర్మల్ జిల్లా), ధూళిపాళ (గుంటూరు జిల్లా), వెంకటాచలం (నెల్లూరు జిల్లా) మరియు పాలొంచ (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) సంఘటితంగా మారుమూల గ్రామాలలోని రోగులకు వంద కార్నియా మార్పిడులు చేసారు.

సమాజంలోని అన్ని వర్గాలకూ సమానమైన మరియు సమర్ధవంతమైన నేత్ర సంరక్షణను అందించాలనే తన దృష్టిని ఎల్విపిఇఐ విశ్వసిస్తుంది. సంస్థ కంటి ఆరోగ్య పిరమిడ్ నమూనా అత్యుత్తమ నాణ్యతగల సమగ్ర నేత్ర సంరక్షణను అందిస్తున్నది. క్లిష్టమైన శస్త్రచికిత్సలను మారుమూల గ్రామాలలో చేయడానికి శాశ్వతమైన సౌకర్యాలతో అత్యుత్తమ మౌలిక వసతులను కలిగి ఉంది. తన సర్జన్లు మరియు నేత్రనిధి నిపుణుల బృందాన్ని అభినందిస్తూ "ఈప్రగతి "ఎన్నడూ ప్రయాణించని మార్గం" అనేదానికి ఉదాహరణ. మేము 32 సంవత్సరాల క్రితం ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థను స్థాపించినప్పుడు కార్నియా మార్పిడిని మర్చిపొమ్మని, భారతదేశంలో అది అసాధ్యమని చెప్పినప్పటి పరిస్థితినుంచి ఇప్పుడు మేము ఈ అద్భుతమైన విన్యాసాన్ని సాధించాము. ఇది సాధించడానికి మా బృందంలో

ఎంతోమంది చాలా కష్టపడ్డారు. మేము గర్వపడేటట్లు చేసినందుకు వారికి నా ధన్యవాదాలు", అన్నారు **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపకులు మరియు అధ్యక్షులు, డా గుళ్ళపల్లి ఎం రావు.**

మార్పిడి చేయగల కార్నియాల సేకరణను అత్యధికంగా పెంచడానికి మరియు భారతదేశంలో, ఆసియాలోని మరియు ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర ప్రాంతాలలో నేత్రనిధి పనితీరు ప్రమాణాలను పెంచడానికి గత 32 సంవత్సరాలుగా ఎల్విపిఇఐ కృషిచేసింది. నేత్రనిధి అత్యుత్తమ ప్రమాణాలతో పాటు తమ అంతర్జాతీయ స్థాయి శిక్షణ మరియు ప్రావీణ్యతల ఫలితంగా సంస్థలోని నిపుణులైన కార్నియా సర్జన్లు మార్పిడి శస్త్రచికిత్సలనుంచి అత్యుత్తమ ఫలితాలను పొందగలుగుతున్నారు. ఎల్విపిఇఐలో 1989లో స్థాపించిన రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి (ఆర్ఐఈబి) భారతదేశంలో చూపు పునరుద్ధరించే కార్నియాలను అందజేసే అతిపెద్ద ప్రదాత మరియు నేత్రనిధిలో సైట్-లైఫ్ అత్యుత్తమ కేంద్రం. 2015 సంవత్సరంలో కార్నియా మార్పిడి రంగంలో తమ వ్యవస్థ అంతటిలోనూ 20,000 కార్నియా మార్పిడులు చేసి ప్రపంచంలోనే  మొట్టమొదటి ఏకైక సంస్థగా ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ చరిత్ర సృష్టించింది.

కార్నియా మార్పిడి శస్త్రచికిత్స సాధారణంగా నేత్రనిధి అందుబాటులో ఉన్న పెద్ద నగర కేంద్రాలకే పరిమితమై ఉన్నది. నగరంలో చికిత్సకోసం తమ రోజుకూలీ పోగొట్టుకోవడమే కాక నగరంలో ఉండటానికి, ప్రయాణించడానికి తమ జేబునుంచి ఖర్చుచేయవలసిరావడంతో తరచుగా ఇది పేద వ్యవసాయ కార్మికులకు ఒక పెద్ద ఆర్థికభారం. "ఎల్విపిఇఐ గ్రామీణ ద్వితీయ శ్రేణి కేంద్రాలలో శుక్లాలు మరియు సాధారణ గ్లకోమా శస్త్రచికిత్సలు చేయడానికి పూర్తి వనరులు అందుబాటులో ఉన్నాయి. కానీ ఇప్పుడు, గత మూడు సంవత్సరాలుగా, క్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయడంద్వారా భారతదేశంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల ముంగిటికి చేర్చడానికి మా ద్వితీయ శ్రేణి కేంద్రాల వైద్య మరియు శస్త్రచికిత్స అందుబాటును మేము విజయవంతంగా అధికం చేసాము. కార్నియా మార్పిడి రోగులకు శస్త్రచికిత్స తరువాతి సంరక్షణపట్ల శ్రద్ధ వహించడానికి మా ద్వితీయ శ్రేణి కేంద్రాలలో సిబ్బంది తగిన శిక్షణ పొందారు" అన్నారు డా రావు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ)  1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

L V Prasad Eye Institute

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 180 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఫోన్: +91 040 23547254, +91 040 30612444; Mobile: +91 9849171895

ఈమెయిల్: ysreedevi@lvpei.org

వెబ్-సైట్: www.lvpei.org